## రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు అక్కాచెల్లెలు ఎంపిక


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సౌమ్య, సౌందర్య

ఓదెల, అక్టోబర్ 2: కొలనూర్ జడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న అక్కాచెల్లెలు రేండ్ల శ్రావ్య, సౌమ్య రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ పూరెల్ల సదానందం తెలిపారు. గోదావరిఖనిలోని ఎన్టీపీసీ టౌన్ షిప్‌లో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. షాట్‌పుట్‌లో శ్రావ్య అండర్ -17విభాగంలో మొదటిస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. సౌమ్య అండర్-14 విభాగంలో షాట్‌పుట్‌లో మొదటిస్థానంలో నిలిచింది. వీరిని హెచ్ఎం నిట్టూరి యేసుదాస్, గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆర్థిక సాయం అందజేత

మంథని రూరల్.అక్టోబర్ 2 :ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన కటుకు రమ్య-శ్రీధర్ దంపతుల కుమారుడు మణికంఠ జన్మదినం సందర్భంగా గోదావరిఖని గాంధీనగర్‌లో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సబేరాకు రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. కటుకు నాగయ్య చారిటబుల్ ట్రస్ట్, భరోసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితురాలికి అందజేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 2: పెద్దపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారినికి కృషి చేస్తానని ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు పెరుక రాయమల్లు అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు బుధవారం ఐఎన్టీయూసీలో చేరారు. అనంతరం నూతన కమిటీని నియమించారు. గౌరవ అధ్యక్షుడిగా భూషణవేన రమేశ్‌గౌడ్, సలహాదారుడిగా మసియొద్దీన్, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శంకర్, మామిడిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లారపు కొమురయ్య, కోశాధికారి జల్లి ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా అంజయ్య, స్వామి, రవీందర్ , అరుణ్, లక్ష్మి, ప్రమీల, నర్సయ్య, స్వామిని ఎన్నుకున్నారు.

## ఉత్తమ సేవలకు పురస్కారం...

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 2: కాపులపల్లిలో ఉత్తమ సేవల అందించిన పంచాయతీ అధికారులతో పాటు పలువురు వృద్ధులను సన్మానించారు.ఎంఈవో సురేందర్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఏడెల్లి శంకరయ్య, కార్యదర్శి సయ్యద్ అంజత్ పాషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

ONE SITTING
FOR DISCONTINUED STUDENTS
Direct 10th, Inter:- MPC/M.BIPC/ BIPC/ MEC /CEC/ HEC Degree:- BA/BCOM/ BSC / BBA/ BBM/ BCA /B.ED /B.Tech. PG:- M.A / M.COM/ MSC/ MBA / MCA & M.Tech All the courses are recognized under all private & Govt Universities.
Contact No: 9490577501

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189


గోదావరిఖని : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఫర్టిలైజర్ సిటీ : గాంధీ విగ్రహానికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీ శ్రీనివాస్


మంథని : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గాంధీజీ జీవితం అందరికీ ఆదర్శం


పెద్దపల్లి : కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అధికారులు

పెద్దపల్లి, అక్టోబర్2: మహాత్మా గాంధీ జీవన విధానం అందరికీ ఆదర్శమని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో బుధవారం అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అవరోధాలను ఎదుర్కొంటూ లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలన్నారు. గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలన్నారు. అనంతరం మహాత్మా గాంధీ స్మారక నిధి వారు రూపొందించిన మహాత్మ గాంధీ సూక్తుల పుస్తకాన్ని కలెక్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి దోమ ఆదిరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సీహెచ్ శివయ్య, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ వీ ప్రభాకర్, డీఎంహెచ్‌వో కే ప్రమోద్ కుమార్, జిల్లా హార్టికల్చర్ ఆదికారి జగన్మోహన్‌రెడ్డి, డీపీవో వీర బుచ్చయ్య, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సీ సెక్షన్ పర్యవేక్షకుడు బండి ప్రకాశ్, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలసాని వెంకటేశం, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో..**

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేశ్, కౌన్సిలర్లు మహాత్ముడి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లైశెట్టి భిక్షపతి, తాడూరి పుష్పకళ శ్రీమాన్, తూముల సుభాష్, పోతాని పురుషోత్తం, భూతగడ్డ సంపత్, కో -ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, ఫహీం, మేనేజర్ శివప్రసాద్, టీపీఎస్ వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**పెద్దపల్లి మండలంలో..**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 2: పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ఎండీ, ఫయాజ్ అలీ, ఏపీవో రమేశ్ బాబు, కార్యాలయ అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

**గ్రంథాలయంలో**

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 2: పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది యూనస్ ఖాద్రీ, పాఠకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 2: సుభాష్‌నగర్‌లో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ మహాత్ముడి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పట్టణ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, జగదీశ్, అభిలాష్, అనిల్, సంతోష్, కల్యాణ్, నదీం, ఫసి, రవూఫ్ పాల్గొన్నారు.

**ఎలిగేడులో..**

ఎలిగేడు,అక్టోబర్ 2: స్థానిక ఎంపీడీవో కార్యాలయంతో పాటు గ్రామ పంచాయతీలో గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్‌రావు, తహసీల్దార్ బషీరొద్దీన్, ఏవో ఉమాపతి, కార్యదర్శులు పాల్గొన్నారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, అక్టోబర్ 2 : ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ దవాఖాన, జీపీల్లో గాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ తహసీల్దార్ స్వర్ణ, ఎంపీవో అనిల్‌రెడ్డి, మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఓదెలలో.**

ఓదెల, అక్టోబర్ 2: స్థానిక మండల పరిషత్, తహసీల్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

**సుల్తానాబాద్‌లో**

సుల్తానాబాద్, అక్టోబర్ 2 : పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం తిరుమల లడ్డూను కలుషితం చేసిన వారిని శిక్షించాలని కోరుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో కొమురవెల్లి రామ్మూర్తి, కొమురవెల్లి భాస్కర్, తొడుపునూరి రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, చకిలం మారుతి, పల్ల కిషన్, నాగమల్ల ప్రశాంత్, మాదూరి సందీప్, అల్లంకి సత్యనారాయణ, అల్లంకి ఆనందం, శివనాత్రి ప్రసాద్, తదితరులున్నారు.

**కాల్వశ్రీరాంపూర్‌లో..**

కాల్వశ్రీరాంపూర్ ,అక్టోబర్ 2: గాంధీ జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్ కార్యాలయంతో పాటు, మంగపేటలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, డీటీ శంకర్, సిబ్బంది నాయకులు ఉన్నారు.

**ధర్మారంలో..**

ధర్మారం,అక్టోబర్ 2: ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ నాయకులు, లయన్స్,లయన్స్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులు జైన రాజమౌళి, తాటిపల్లి ఈశ్వర్, ఎలగందుల అశోక్, కొల్లూరి కిశోర్, గుంత భాస్కర్, అవ్వ మహేశ్, ద్రాక్షపల్లి సంతోష్, మాచర్ల నాగరాజు, జైన రాజు, డాక్టర్ రంగ రామన్న, చెన్న భూమన్న, పడకంటి నర్సయ్య, తాటిపల్లి వంశీ, ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోగాల తిరుపతి, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు సిరిపురం సత్యనారాయణ, ఆర్‌సీ తాళ్లపల్లి సురేందర్, క్లబ్ అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి, జోన్ చైర్మన్ డాక్టర్ కామని శ్రీనివాస్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో**

గోదావరిఖని, అక్టోబర్ 2: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నాయకులు బొడ్డు రవీందర్, తోడేటి శంకర్‌గౌడ్, నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, మేకల కొమురయ్య, నీరటి శ్రీనివాస్, బుర్రి వెంకన్న, సత్తు శ్రీనివాస్, కొర్రి ఓదెలు, కోడి రామకృష్ణ, ఆవుల వెంకటేశ్, బచ్చలి రాములు, చింటూ, పిల్లి రమేశ్, ఇరుగురాళ్ల శ్రావణ్ ఉన్నారు. ఎన్సీపీ నాయకులు చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్సీపీ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేకల శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్, నాయకులు మొలుగూరి మహేశ్, చెన్నూరి నాగరాజు, నాగుల శివకుమార్, కుమ్మరి నాగార్జున, పొడిశెట్టి మణిదీప్, సదానందంగౌడ్, భాస్కర్ ఉన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో**

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 2: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని గాంధీ విగ్రహానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ రామగుండం నగరపాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్లు, నాయకులు మహంకాళిస్వామి, బొంతల రాజేశ్, తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, పాతిపల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాశ్, ఎండి ముస్తఫా, గట్ల రమేశ్, చుక్కల శ్రీనివాస్, కొప్పుల శంకర్, యుగేందర్, యాకూబ్, సతీశ్, సింహాచలం, సాంబమూర్తి, వరలక్ష్మి ఉన్నారు. గోదావరిఖని చౌరస్తాలో బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**రామగుండం కమిషనరేట్‌లో...**

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కమిషనర్ ఎం శ్రీనివాస్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ దామోదర్, మల్లేశం, ఆర్ఎస్ఐలు అనిల్, శ్రావణి, పోచలింగం, ఏఆర్, స్పెషల్‌పార్టీ సిబ్బంది ఉన్నారు.

**ఎన్టీపీసీలో**

జ్యోతినగర్, అక్టోబర్ 2: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని మహాత్మాగాంధీ స్టేడియంలో బాపుజీ విగ్రహానికి ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఈడీ మాట్లాడారు. అనంతరం ఉన్నతాధికారులు, ఉద్యోగులతో కలిసి టౌన్‌షిప్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. జీఎం బంగ్లా ఏరియాలో మాస్ ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎంలు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 2: టీబీజీకేఎస్ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, అబ్బు శ్రీనివాస్, బేతి చంద్రయ్య, అనిల్‌రెడ్డి, మల్లీశ్వర రావు, వెంకటి, తిరుపతి, రాజిరెడ్డి, నరేశ్, కమలాకర శ్రీనివాస్ తదితరులున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని మహాత్ముడి విగ్రహానికి ఎస్ఎంఎస్ ప్లాంట్ ఏజీఎం నూక రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు అనంతుల రాజు, సత్యనారాయణ, సతీష్‌కుమార్, సంపత్, గంప శ్రీనివాస్, తాటిపల్లి దేవయ్య, నవీన్‌కుమార్, అశోక్, రాజేందర్ తదితరులున్నారు.

**రామగుండం కార్పొరేషనల్‌లో..**

కోల్‌సిటీ, అక్టోబర్ 2: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, మేయర్ అనిల్ కుమార్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన పారిశుధ్య కార్మికులకులకు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**మంథనిలో..**

మంథని, అక్టోబర్ 2: పట్టణంలోని గాంధీచౌక్‌లో మహాత్ముడి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, కాయితీ సమ్మయ్య, గొబ్బూరి వంశీ, మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం, సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. మున్సిపల్ పారిశుద్య కార్మికులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, వీకే.రవి, సిబ్బంది పాల్గొన్నారు.

**కమాన్‌పూర్‌లో..**

కమాన్‌పూర్, అక్టోబర్ 2: మండల కేంద్రంలోని అంగడి బజారులో కమాన్‌పూర్ గౌడ సంఘం, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, జిల్లా కార్యదర్శి సయ్యద్ సయీద్ అన్వర్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వైనాల రాజు గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు నివాళుర్పించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, కోలే టి మారుతి, మాజీ సర్పంచ్‌లు కట్కం రవీందర్, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, ఆకుల ఓదెలు, సాగి శ్రీధర్‌రావు, మాజీ ఎంపీటీసీలు బొల్లంపెల్లి తిరుపతి గౌడ్, శెవ్వ శంకరయ్య, నాయకులు పాల్గొన్నారు.

**రామగిరి మండలంలో...**

రామగిరి, అక్టోబర్ 2: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు. చందనాపూర్, పెద్దంపేట, బుధవారం పేట గ్రామ పంచాయతీల్లో జీపీ సిబ్బందికి యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో సభలు నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాలలో ఎంపీడీవో శైలజారాణి, ఎంపీవో ఉమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శృతి, ఇరిగేషన్ ఏఈ రమేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

**ముత్తారంలో..**

ముత్తార, అక్టోబర్ 2: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేశ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


సుల్తానాబాద్‌లో..


యైటింక్లయిన్ కాలనీ : టీబీజీకేఎస్ కార్యాలయంలో..


కాల్వశ్రీరాంపూర్‌లో..


ధర్మారంలో..

## బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

కోల్‌సిటీ, అక్టోబర్ 2: సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన కార్పొరేషన్, పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి సన్మానం

కమాన్‌పూర్, అక్టోబర్ 2: కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. 19 మంది పారిశుధ్య సిబ్బందిని గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో వారి సేవలను గుర్తించి సన్మానించారు. అనంతరం మాస్ క్లీనింగ్ డ్రైవ్‌లో భాగంగా అంగడి బజారు ప్రాంతంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీవో భాస్కర్, పంచాయతి కార్యదర్శి రాజ్‌కుమార్, ఆశ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో లయన్స్ క్లబ్

కోల్‌సిటీ, అక్టోబర్ 2: రామగుండం లయన్స్ క్లబ్ సభ్యులు బుధవారం సమాజ సేవలో తరించారు. స్థానిక నగర పాలక సంస్థ పారిశుధ్య సిబ్బందికి గొడుగులు పంపిణీ చేశారు. లయన్స్ భవన్‌లో నిరుపేద విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు. నగరంలో దాదాపు 200 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. సీనియర్ లయన్ లక్మారెడ్డి సహకారంతో నిరుపేద ఇంజినీరింగ్ విద్యార్థికి రూ.20వేల సాయం అందించారు. పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. రక్తదానం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పూలు విక్రయిస్తున్న గ్రామీణ ప్రాంత రైతులకు అల్పాహారం అందజేశారు. మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా సుమారు 200 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో మాజీ జిల్లా గవర్నర్ రాజిరెడ్డి, ప్రమోద్‌కుమార్, క్లబ్ పీఎస్‌టీలు పీ.మల్లికార్జున్, ఎల్లప్ప, గోవర్ధన్‌రెడ్డి, మాజీ పీఎస్‌టీలు తానిపర్తి విజయలక్ష్మి, కళావతి, మనీషా, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రహరీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

మంథని రూరల్, అక్టోబర్ 2: మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి రూ. 36 లక్షలతో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సూరయ్యపల్లి పంచాయతీ పరిధిలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ ఆరా తీశారు.

## కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 2: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేవీపీఎస్ జెండా ఎగురవేశారు. ఇక్కడ మోదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, వెంకటస్వామి, శ్రీను, నర్సయ్య, ఇమ్రాన్, ఆదిత్య ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 2: అప్పన్నపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎ.మణికంఠ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మణికంఠను హెచ్ఎంతో పాటు పీఈటీ డాక్టర్ వేల్పుల సురేందర్ ఉపాధ్యాయులు అభినందించారు.


## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్‌గా రమేశ్

గోదావరిఖని, అక్టోబర్ 2: గోదావరిఖనికి చెందిన అబ్బా రమేశ్‌కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా సర్టిఫికెట్ లభించింది.ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో గంప నాగేశ్వర్‌రావు నిర్వహించిన ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాప్‌లో రమేశ్ శిక్షణ పూర్తితో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా సర్టిఫికెట్ పొందాడు.

## ఎస్సారెస్పీ కాల్వలోకి కొట్టుకువచ్చిన శవం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 2: మల్యాల- ఆరెపల్లె గ్రామాల మధ్యన ఉన్న ఎస్సారెస్పీ కాల్వలోకి గుర్తు తెలియని శవం కొట్టుకు వచ్చినట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కాల్వలో ఉన్న శవాన్ని బయటకు తీశారు. కార్యదర్శి రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి వయసు సుమారు 30 ఏళ్లు, ఉంటాయని, ఎత్తు 5.2, చామనచాయ రంగు, ఒంటిపై ఎలాటిం దుస్తులు లేవని తెలిపారు. పోస్టుమార్టం కోసం శవాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించామన్నారు.

## నేటి నుంచి శరన్నవరాత్రులు


గోదావరిఖనిలో అమ్మవారి ఆగమనం

కోల్‌సిటీ, అక్టోబర్ 2: సకల దేవతా స్వరూపిణి జగన్మాత ప్రత్యేక పూజలందుకోవడానికి నేడు మండపాల్లో కొలువుదీరనుంది. గురువారం నుంచి ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లలో భక్తులు నిమగ్నమయ్యారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని ఆయా రూపాల్లో అలంకరించి పూజించనున్నారు. గోదావరిఖని జవహర్‌నగర్‌లోని జయదుర్గాదేవి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే నగరంలోని పలు ప్రాంతాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారి ఆగమనం ఘనంగా నిర్వహించారు.

## దసరా ఉత్సవాల నిర్వహణపై సమావేశం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 2: ప్రశాంత వాతావరణంలో దసరా ఉత్సవాలు జరుపుకోవాలని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు. దసరా ఉత్సవాల నిర్వహణపై కులసంఘాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కాల్వశ్రీరాంపూర్ జీపీ కార్యాలయంలో బుధవారం సీఐ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీటీ శంకర్, ఎంపీవో గోవర్ధన్, ఎస్ఐ వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి సత్యానారాయణరెడ్డి, కుల సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతి

ముత్తారం, అక్టోబర్ 2: ఖమ్మంపల్లి పంచాయతీ బిల్ కలెక్టర్ మనోజ్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ వినతి అందజేశారు. బిల్ కలెక్టర్ మనోజ్ సమయ పాలన పాటించడం లేదని, భూపాలపల్లి జిల్లాలోని మల్హర్ మండలం తాడిచర్ల లో నివాసం ఉంటూ అక్కడి నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నాడని తెలిపారు. బిల్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## సోషల్ మీడియా పోస్టులపై నిఘా

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 2: సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై పోలీసు నిఘా ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన, ఇతరులకు పంపించినా చర్యలు తప్పవని, కేసులు నమోదు చేసి పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కమిషనరేట్‌లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ద్వారా సోషల్ మీడియా పోస్టులపై మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. కొందరు ఐపీ అడ్రస్‌లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కొందరు మీడియా ప్రొఫైల్ డీపీలుగా చట్ట విరుద్ధంగా మారణాయుధాలతో కూడిన ఫొటోలను పెట్టుకుంటున్నారని, వాటిని వెంటనే తొలగించాలని సీపీ హెచ్చరించారు.

## ముగిసిన మహాలయ పక్షం..!

కమాన్‌పూర్, అక్టోబర్ 2: పితృదేవతలను తలుచుకుని వారి పేరిట తర్పణాలు విడిచే కాలాన్ని 'మహాలయపక్షం' పితృపక్షం అని పిలుస్తుంటారు.బాద్రపధ బహుళ పాడ్యమి నుంచి అమావాస్య మధ్యనున్న 15 రోజుల కాలాన్ని 'మహాలయ పక్షంగా' పరిగణిస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17న ప్రారంభమై అక్టోబర్ 2తో ఈ మహాలయ పక్షం ముగిసింది. 14 రోజుల్లో కుదరని పరిస్థితుల్లో చివరి రోజు అమావాస్యనాడు అందరి పేరిట తర్పణం విడవొచ్చు. అందుకే ఆ రోజును 'సర్వపితృ' అమావాస్య అంటారు. దీన్ని కొన్ని ప్రాంతాల్లో పెత్తరమాస అని పలుకుతుంటారు.

## సంతానం లేదని ఆత్మహత్య

ఓదెల, అక్టోబర్ 2: ఓదెలకు చెందిన ముద్దసాని సమ్మయ్య (48) పురుగుల మందు ఆత్యహత్య చేసుకున్నట్లు పొత్కపల్లి హెడ్‌కానిస్టేబుల్ అనుమాండ్ల కిషన్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. సమ్మయ్యకు వివాహమై 20 ఏళ్లు అవుతుంది. సంతానం లేకపోవడంతో వేదనకు గురై మద్యానికి బానిసయ్యాడు. జీవితం మీద విరక్తి చెంది నాలుగు రోజుల క్రితం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు కరీంనగర్ దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సమ్మయ్య మృతి చెందగా, అతని కళ్లను సదాశయ ఫౌండేషన్ వారికి కుటుంబ సభ్యులు దానం చేశారు. కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు భీష్మాచారి కృతజ్ఞతలు తెలిపారు.